News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :247 | ఖమ్మం | శుక్రవారం అక్టోబర్ 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ.. మహిళలతో నృత్యాలు



- ఓ వ్యాపారి ఆధ్వర్యంలో నిర్వహణ
- పాల్గొన్న రాజకీయ నాయకులు, రియల్టర్లు
- నిందితుల అరెస్టు.. స్టేషన్ బెయిలుపై విడుదల



: హైదరాబాద్ శివారులోని ఓ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ వ్యవహారం కలకలం రేపింది. భారాస నాంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చందపేట ఆనంద్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ సోదరుడు, గన్‌ఫౌండ్రీ మాజీ కార్పొరేటర్ మధుగౌడ్, రియల్టర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు తదితరులు పాల్గొన్న పార్టీని రంగారెడ్డి జిల్లా మంచాల పోలీసులు బుధవారం అర్ధరాత్రి భగ్నం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన మహిళలతో నృత్యాలు చేయిస్తూ వీరంతా మద్యం తాగుతుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మంచాల మండలం లింగంపల్లి శివారులోని ఫాంహౌస్‌లో జరిగిన ఈ పార్టీలో మొత్తం 25 మంది పురుషులు, 8 మంది మహిళలు పాల్గొన్నారు. నిందితుల నుంచి

వివరాలు 2లో..




## జూబ్లీహిల్స్ ఫేక్ ఓట్ల కేసు

# మేం జోక్యం చేసుకోలేం

- ఇప్పటికే జిల్లా ఎన్నికల ఆఫీసర్లు విచారిస్తుండ్రు
- మాగంటి సునీత, కేటీఆర్ పిటిషన్ పై వాదనలు
- విచారణ ముగించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం

పిటీషనర్లు చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారికి ఫిర్యాదు చేశారని ఎలక్షన్ కమిషన్ తరపు న్యాయవాది అవినాష్ కోర్టుకు తెలిపారు. ఓటర్ల నమోదు అనేది నిరంతర ప్రక్రియని, 21వ తేదీ వరకు పరిశీలన చేస్తారని వాదనలు వినిపించారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారిని సైతం వివరణ అడిగినట్లు ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఇరు పక్షాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం ఈ పిటిషన్‌లో ప్రత్యేక ఆదేశాలు ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపింది. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందన ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొన్నది. ఈ కేసు విచారణను ముగిస్తున్నట్లు తెలిపింది.

వివరాలు 2లో..

### ఎలాంటి ఆదేశాలనూ ఇవ్వలేం: హైకోర్టు

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో ఓట్ చోరీపై హైకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ సమయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చింది. అదే క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రత్యేకంగా ఆదేశాలు కూడా ఇవ్వలేమని తెలిపింది. బోగస్ ఓట్లు తొలగించాలంటూ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ పై సీజే అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. జూబ్లీహిల్స్‌తో సంబంధం లేనివారు ఓటర్ జాబితాలో చేరారని బీఆర్ఎస్ తరపున న్యాయవాది దామా శేషాద్రినాయుడు తన వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్‌లో 19వందలకు పైగా బోగస్ ఓట్లు ఉన్నాయని బెంచ్ కు తెలిపారు. 12 వేల మంది బయటి వ్యక్తులకు ఓట్లు ఉన్నాయన్నారు. కొంతమందికి రెండు ఓట్లు కూడా ఉన్నాయని వివరించారు.

## గుజరాత్ రాజకీయాల్లో కీలక పరిణామం.. సీఎం తప్ప మంత్రులు మొత్తం రాజీనామా

- ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా తప్పుకున్న మంత్రులు
- నేడు మధ్యాహ్నం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ
- పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా రాజీనామా

వివరాలు 2లో..



## నవంబర్ 14న కోర్టుకు రండి..

### దగ్గుబాటి హీరోలకు న్యాయస్థానం ఆదేశం

- హోటల్ కూల్చివేత కేసులో దగ్గుబాటి ఫ్యామిలీకి చిక్కులు
- వెంకటేశ్, రానా, సురేశ్ బాబు, అభిరామ్‌పై కేసు నమోదు
- నవంబర్ 14న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం
- పర్సనల్ బాండ్ సమర్పించాలని సూచించిన నాంపల్లి కోర్టు
- కోర్టు ఆదేశాలను ధిక్కరించారన్న ఆరోపణలపై విచారణ

వివరాలు 2లో..



## అమీర్‌పేట వరద కష్టాలకు చెక్... హైడ్రా ప్రత్యేక ఆపరేషన్!

- అమీర్‌పేట వరద సమస్యకు హైడ్రా పరిష్కారం
- పూడుకుపోయిన నాలాలను శుభ్రం చేసే పనుల పరిశీలన
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయి పర్యటన
- ఇప్పటివరకు 45 ట్రక్కుల పూడిక తొలగింపు
- నగరమంతా ఇదే విధానం అమలు చేయాలని సూచన
- 10 సెం.మీ వర్షం కురిసినా తప్పిన ముంపు ముప్పు

వివరాలు 2లో..



## థాంక్యూ మోదీ గారూ!...

### ప్రధానికి ఘనంగా వీడ్కోలు పలికిన సీఎం చంద్రబాబు

- కర్నూలులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన
- రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పలు రంగాల్లో మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యం
- ప్రధానికి ఘనంగా వీడ్కోలు పలికిన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలకమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- పారిశ్రామిక ప్రగతికి ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని వెల్లడి

వివరాలు 2లో..



## లోకల్ బాడీ ఎలక్షన్లలో ఇద్దరు పిల్లల రూల్ తొలగింపు

### తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు ఇవే



- ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధన తొలగించి చట్టాన్ని మార్చేందుకు ఆమోదం
- ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయం
- రాష్ట్రంలో కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులనే నిబంధనను తొలగించి, చట్టాన్ని మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు కూడా పోటీకి అర్హులవుతారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశం వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు తెలిపారు. పలు రంగాలకు భూకేటాయింపులు జరిపేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామని తెలిపారు.రాష్ట్రంలో కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50 శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేసిందని అన్నారు. నల్సార్ యూనివర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తామని, రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించామని తెలిపారు.కేంద్రం కొనుగోలు చేసినా చేయకపోయినా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీని వేశామని అన్నారు. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




## బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్లే!

### జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయదు

- మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్
- జూబ్లీహిల్స్ లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయదు
- దారుస్సలాం నిర్ణయించిన అభ్యర్థి నవీన్ యాదవ్
- ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్టేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం (అక్టోబర్ 16) జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ కనుసన్నల్లో పని చేస్తున్నాయని అన్నారు. మజ్లిస్ పార్టీకి అభివృద్ధి అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్ పారట్ఈ ఏం మొహం పెట్టుకొని

వివరాలు 2లో..

## పతి భారతీయుడి బాగు కోసం

# శ్రీశైలంలో ప్రార్థించాను

- శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ
- దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడి
- ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని
- మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ
- రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

: ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని

వివరాలు 2లో..



# అమీర్‌పేట వరద కష్టాలకు చెక్...

# హైడ్రా ప్రత్యేక ఆపరేషన్!

హైదరాబాద్ నగరంలోని అమీర్‌పేట వాసులకు ఏళ్లుగా వర్షాకాలంలో ఎదురయ్యే వరద కష్టాలకు ఈ ఏడాది తెరపడింది. హైదరాబాద్ రెయిన్‌వాటర్ డ్రైనేజీ అడ్మినిస్ట్రేషన్ (హైడ్రా) చేపట్టిన నాలాల పూడికతీత పనులు సత్ఫలితాలనిచ్చాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం అమీర్‌పేటలో పర్యటించి, జరుగుతున్న పనులను పరిశీలించారు. జూబ్లీహిల్స్, యూసుఫ్‌గూడ, మధురానగర్ వంటి ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు అమీర్‌పేట వద్ద నిలిచిపోవడంతో ఏటా ప్రధాన రహదారి నడుం లోతు నీటిలో మునిగిపోయేది. దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్త, మట్టి, పరుపులు, దిండ్లతో ఇక్కడి 6 ప్రధాన పైపులైన్లు పూర్తిగా మూసుకుపోవడమే దీనికి కారణమని అధికారులు గుర్తించారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, ఇరిగేషన్ విభాగాల సమన్వయంతో ఈ పూడికతీత పనులను చేపట్టారు. ఇప్పటివరకు 45 ట్రక్కుల పూడికను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. అమీర్‌పేటలో అనుసరించిన విధానం నగరంలోని అనేక ముంపు ప్రాంతాలకు ఒక నమూనా అని తెలిపారు. ఇదే మాదిరిగా నగరవ్యాప్తంగా కల్వర్టులు, పైపులైన్లలో పూడిక తొలగిస్తే వరద సమస్యను చాలా వరకు అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గాయత్రీ నగర్ ప్రాంతంలో మిగిలిన పైపులైన్ల పనులను కూడా వేగంగా పూర్తి చేసి, వచ్చే వర్షాకాలానికి ముంపు సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం 3 పైపులైన్లు అందుబాటులోకి రావడంతో ఈసారి 10 సెంటీమీటర్ల వర్షం పడినా నీరు నిలవలేదని అధికారులు కమిషనర్‌కు వివరించారు. మిగిలిన 3 లైన్ల పనులు కూడా పూర్తయితే 15 సెంటీమీటర్ల వర్షపాతాన్ని కూడా తట్టుకునే సామర్థ్యం వస్తుందని వారు తెలిపారు. హైడ్రా చేపట్టిన పనులపై స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# థాంక్యూ మోదీ గారూ!...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో ఒక కీలక ముందడుగు పడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కర్నూలు పర్యటనలో భాగంగా సుమారు రూ.13,430 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కర్నూలు విమానాశ్రయంలో ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సాదరంగా వీడ్కోలు పలికారు.

దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. వివిధ రంగాలలో రాష్ట్ర సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈ ప్రాజెక్టులను ప్రారంభించినట్టు వెల్లడించారు. పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ ఉత్పత్తులతో పాటు పెట్రోలియం, సహజ

వాయువు వంటి కీలక రంగాలను బలోపేతం చేసే దిశగా ఈ పనులు రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలను పటిష్ఠం చేయడం, పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేయడం, అన్ని ప్రాంతాల మధ్య సమతుల్య ఆర్థిక అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా రాయలసీమ వాసులకు ఎంతో సంతోషకరమైన రోజని అభివర్ణించారు. రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని తన పర్యటనను ముగించుకుని తిరిగి వెళుతున్న సందర్భంగా, ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో పాటు పలువురు ఇతర నాయకులు, అధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ.. మహిళలతో నృత్యాలు

- మొదటి పేజి తరువాయి

రూ.2.45 లక్షలు, 25 ఫోన్లు, 11 కార్లు, 27 మద్యం సీసాలు, స్పీకర్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం..

**ఇతర రాష్ట్రాల నుంచి అమ్మాయిలు**

కాచిగూడకు చెందిన వ్యాపారి రుద్రశెట్టి సప్తగిరి (49) తన ఫాంహౌస్‌లో స్నేహితులతో కలిసి రేవ్‌పార్టీ ఏర్పాటు చేశాడు. నృత్యాల కోసం ముంబయి, పశ్చిమబెంగాల్, ఏపీలోని గాజువాక ప్రాంతాలకు చెందిన ఎనిమిది మంది మహిళల్ని పిలిపించాడు. బుధవారం సాయంత్రం రేవ్ పార్టీ మొదలవ్వగా.. సప్తగిరి స్నేహితులైన చందపేట ఆనంద్‌కుమార్‌గౌడ్ (63), మాజీ కార్పొరేటర్ మధుగౌడ్ (57) సహా వివిధ ప్రాంతాలకు చెందిన 24 మందిని ఆహ్వానించాడు. అర్ధరాత్రి వేళ భారీ శబ్దాలతో రేవ్ పార్టీ జరుగుతున్నట్లు తెలిసి పోలీసులు అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో పురుషులు మద్యం తాగుతుండగా.. మహిళలు నృత్యాలు చేస్తున్నారు. మహిళా డ్యాన్సర్లు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఇచ్చి రప్పించినట్లు పోలీసుల విచారణలో తేలింది. మద్యం వినియోగానికి అనుమతులు తీసుకోలేదు. అందరినీ పోలీసులు అరెస్టు చేసి.. స్టేషన్‌బెయిల్‌పై విడిచిపెట్టారు.

# బీఆర్ఎస్‌కు ఓటేస్తే మోరీలో వేసినట్లే!

- మొదటి పేజి తరువాయి

ఓట్లు అడుగుతోందని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు విపరీతంగా దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్ళుగా వీధిలైట్లు కూడా వేయలేని దుస్థితి లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా పోటీ చేసే ఎంఐఎం జూబ్లీహిల్స్ లో ఎందుకు పోటీ చేయడంలేదో చెప్పాలని అన్నారు. దారుస్సలాం నిర్ణయించిన అభ్యర్థి కే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని, ఆ పార్టీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఆ పార్టీ నుంచి ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారని ఆరోపించారు. ఈరెండూ ఫిరాయింపు లను ప్రోత్సాహించే పార్టీలేనని అన్నారు. కుటుంబాలు , పార్టీ లో ఉండే కుటుంబాల కోసమే పనిచేస్తాయని విమర్శించారు. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ డీఎన్ఏ ఒక్కటేనని అన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లేనని, ఒక్క ఎంపీ సీటు కూడా ఆ పార్టీ గెలవలేదని అన్నారు. బీజేపీని గెలిపించుకునేందుకు వచ్చే నెల 11 వరకు అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యకర్తల కోసం పూర్తి సమయంఇచ్చి పనిచేస్తున్న దీపక్ రెడ్డి ని గెలిపించుకోవాలని కోరారు. ఇందుకోసం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. సభలు సమావేశాలు నిర్వహించడమే కాదని, జూబ్లీహిల్స్ ను పరిరరక్షించుకోవాలని అన్నారు. స్థానికంగా ఉన్న కార్యకర్తలకు సాయం చేసేందుకే మేం ఇక్కడికి వస్తున్నామని అన్నారు. ఇక్కడ ధర్మం, న్యాయం, ప్రజలు గెలవాలని పని చేయాలని సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు పూర్తి సమయం ఇక్కడే ఉంటారన్నారు.

# స్కూల్ పిల్లలకు కూడా ఫ్రీ బస్సు.. ప్రభుత్వం కొత్త ఆలోచన.. 5 కి.మీ వరకు వర్తింపు..

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ (%ఖూూ%) విద్యార్థుల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా వేల మంది స్కూల్ పిల్లలు ఇకపై స్కూలుకు ఫ్రీగా బస్సులో వెళ్లొచ్చు, రావోచ్చు. చాలా మంది పిల్లలకు, స్కూల్‌కు వెళ్లడం అంత తేలికైన పని కాదు. కర్ణాటకలోని చాలా ప్రాంతాల్లో పిల్లలు స్కూల్‌కు చేరుకోవడానికి చాలా దూరం నడవాల్సి వస్తుంది లేదా డబ్బు ఇచ్చి బస్సుల్లో/ ప్రైవేట్ వాహనాలో వెళ్లాలి. ఇప్పుడు ప్రభుత్వ కొత్త ఆలోచనతో %ఖూూ% స్కూల్స్‌లో చదివే పిల్లలు ఎలాంటి ఖర్చు/భారం లేకుండా ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చు.

ఈ పథకం ముఖ్యంగా స్కూల్ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండే విద్యార్థులకు వర్తిస్తుంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో, బస్సు సౌకర్యం తక్కువగా ఉన్న చోట ఈ ఉచిత ప్రయాణం చాలా మందికి సహాయపడుతుందని విద్యా శాఖ అధికారులు చెబుతున్నారు. కర్ణాటక ప్రభుత్వ స్కూల్స్ (%ఖూూ%) ప్రైమరీ నుండి ఇంటర్ వరకు ఒకేచోట నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. ఇవి పట్టణ, గ్రామీణ ప్రాంతాల పిల్లలకు చాల ఉపయోగపడుతున్నాయి. కానీ, ఇంటికీ స్కూల్‌కీ మధ్య దూరం ఇప్పటికీ పెద్ద సమస్యగా ఉంది.

పల్లెల్లో ఉండే పిల్లలు ఎండలో లేదా వర్షంలో ఐదు లేదా ఆరు కిలోమీటర్లు నడవడం అంత మామూలు విషయం కాదు. కానీ ప్రతిరోజు బస్సు చార్జీలు భరించలేక చాలామంది పిల్లలు స్కూల్‌కి వెళ్లడం మానేస్తున్నారు. అందుకే, ప్రయాణ ఖర్చుల వల్ల ఏ విద్యార్థీ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కొత్త ఉచిత బస్సు ప్రయాణ స్కీం రూపొందించింది. కుటుంబాలకు ఆర్థికంగా సాయం చేయడంతో పాటు, పిల్లలు స్కూల్‌కు రావడం పెంచడం, చదువు మానేయకుండా చూడటం కూడా ఈ పథకం లక్ష్యమని విద్యా శాఖ చెబుతోంది. ప్రతిరోజు బస్సు సౌకర్యం ఉండటం వల్ల పిల్లలు ఎక్కువ రోజులు డుమ్మా కొట్టకుండా సురక్షితంగా స్కూల్‌కు రావడం ఒక అలవాటు చేసుకుంటారు. ఈ ఉచిత బస్సు సౌకర్యం తల్లిదండ్రుల ఆందోళనలను కూడా తగ్గించింది.

పిల్లల భద్రత మరొక ముఖ్యమైన విషయం. ఇంతకుముందు చాలా మంది పిల్లలు ముఖ్యంగా అమ్మాయిలు స్కూల్‌కు చేరుకోవడానికి నిర్మానుష్య రోడ్ల మీద చాలా దూరం నడవాల్సి వచ్చేది లేదా రద్దీగా ఉండే రోడ్లు దాటాల్సి వచ్చేది. ఈ కొత్త పథకం ద్వారా సురక్షితమైన, నమ్మకమైన ప్రయాణం దొరుకుతుంది. విద్యా మంత్రి ప్రకారం బస్సులు సమయానికి నడుస్తాయని, %ఖూూ% స్కూళ్ల సమీపంలో అందుబాటులో ఉంటాయని తెలుపుతూ, రాష్ట్రం స్థానిక రవాణా శాఖలతో కలిసి పనిచేస్తుందన్నారు. ఈ ఫ్రీ బస్సు ప్రయాణ సౌకర్యం ఏ తరగతి అయినా సరే, %ఖూూ% స్కూల్స్‌లోని విద్యార్థులందరికీ వర్తిస్తుంది. దీని వల్ల ముఖ్యంగా ఆర్థిక కష్టాల వల్ల పిల్లలను స్కూల్స్‌కు పంపలేని కుటుంబాలు కూడా ఇప్పుడు పంపుతాయని అధికారులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ప్రభుత్వ స్కూల్స్ గౌరవాన్ని కూడా పెంచుతుందని భావిస్తున్నారు. మంచి సౌకర్యాలు, ఉచిత సదుపాయాలతో కర్ణాటక ప్రభుత్వ స్కూల్స్ నెమ్మదిగా తల్లిదండ్రుల నమ్మకాన్ని తిరిగి పొందుతున్నాయి. ఈ పథకం అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేస్తుంది. పిల్లలు చదువు మానేసే రేట్లను తగ్గించడానికి, ప్రభుత్వ స్కూల్స్ విద్యను బలోపేతం చేయడానికి, పల్లె, పట్టణ విద్య మధ్య తేడాను తగ్గించడానికి అధికారులు దీనిని ఒక గొప్ప ప్రయత్నంగా చూస్తున్నారు.

## నవంబర్ 14న కోర్టుకు రండి..

:ప్రముఖ సినీ నటులు దగ్గుబాటి వెంకటేశ్, రానాలతో పాటు నిర్మాత సురేశ్ బాబు, అభిరామ్‌లకు నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌నగర్‌లోని ఓ హోటల్ కూల్చివేతకు సంబంధించిన కేసులో

నలుగురూ నవంబర్ 14న కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని స్పష్టం చేసింది. ఆ రోజు కోర్టుకు వచ్చి పర్సనల్ బాండ్ సమర్పించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే, ఫిల్మ్‌నగర్‌లోని దక్కన్ కిచెన్ హోటల్‌ను కోర్టు ఆదేశాలను ధిక్కరించి కూల్చివేశారనే ఆరోపణలపై దగ్గుబాటి వెంకటేశ్, రానా, సురేశ్ బాబు, అభిరామ్‌లపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి గురువారం నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా న్యాయస్థానం పై విధంగా ఆదేశాలు ఇచ్చింది. గతంలో ఇచ్చిన కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ ఈ కూల్చివేత జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నమోదైన కేసు విచారణలో భాగంగా దగ్గుబాటి కుటుంబ సభ్యులు కోర్టుకు హాజరు కావడం తప్పనిసరి అని న్యాయస్థానం పేర్కొంది.

## గుజరాత్ రాజకీయాల్లో కీలక పరిణామం.. సీఎం తప్ప మంత్రులు మొత్తం రాజీనామా

గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమం త్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రు లందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు మార్గం సుగమం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. “ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం విస్తరించనున్నారు” అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మంత్రివర్గంలో దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుత ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా, మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్నారు.

## పతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను

- మొదటి పేజి తరువాయి

వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను ‘ఎక్స్’ ఖాతాలో పంచుకున్నారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి. ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు. అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.

## సామాజిక మాధ్యమాల్లో ఫేమస్ అయ్యేందుకు చిన్నారులతో అసభ్యకర కంటెంట్.. తీవ్రంగా స్పందించిన సజ్జనార్

వ్యూస్ మాటలో పడి విలువలు మరిచిపోతే ఎలాగని ప్రశ్న

చిన్నారుల భవిష్యత్తును పణంగా పెట్టడం సరికాదన్న హైదరాబాద్ సీపీ

సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని నిలదీత



వ్యూస్ వ్యామోహంలో విలువలు విస్మరిస్తే ఎలాగని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశ్నించారు. కేవలం వ్యూస్, లైక్స్ కోసం సామాజిక మాధ్యమాల్లో ప్రాచుర్యం పొందడానికి చిన్నారుల భవిష్యత్తును పణంగా పెట్టడం సముచితం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు పిల్లలతో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశించి ఆయన ‘ఎక్స్’ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ సృష్టిస్తూ సమాజానికి ఎటువంటి సందేశాన్ని ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చిన్నారులు, యువతకు స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూ చేసి సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పిల్లలతో ఇష్టానుసారంగా వీడియోలు చేసి వారిని తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ చట్టాల ఉల్లంఘన కిందకే వస్తాయని, ఇది పిల్లలను వేధించినట్టు అవుతుందని ఆయన అన్నారు. మైనర్లతో సహా ఈ తరహా కంటెంట్ సృష్టించి వారి పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలతో రూపొందించే అసభ్యకరమైన కంటెంట్‌ను వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకూడదని ఆయన తేల్చి చెప్పారు. అలా జరగని పక్షంలో చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి వీడియోలు కనిపిస్తే వెంటనే రిపోర్టు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పిల్లలను పెంచడంతో పాటు వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా తల్లిదండ్రుల బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.

# కొట్టె వారి కుటుంబానికి ఎల్.వి రెడ్డి యువసేన ఆర్థిక చేయూత



**సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హోథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామం నందు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాల చేత మరణించిన జూలూరుపాడు మండలం పాపుకొల్లు గ్రామానికి చెందిన కొట్టె లాలమ్మ %ఖ/శీ% పుల్లయ్య కి %వా ఎ% రెడ్డి యువసేన పాపకొల్లు వారు వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా75 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేసినారు ఈ కార్యక్రమంలోమద్దిశెట్టి వంశీ నాయుడు భూక్య అమృనాయక్ అజ్మీర రాంబాబు నవీన్ రాథోడ్ కుదురుపాక సోమయ్య ధర్మరాజుల సత్యనారాయణ నిమ్మటూరి ముత్తయ్య ధర్మరాజుల వెంకటనారాయణ కొదుమూరి కోటేశ్వరరావు బానోత్ సక్రు నాయక్ కొండం వీరభద్రం యాసా రోశయ్య(సిపిఐ నాయకులు) పోగుల శ్రీనివాసరావు నునావత్ మోహన్ బాదావత్ రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులుల

# ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య గారిని కలిసిన వి హెచ్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనంజయ గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పల్లెర్ల గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సార్ గారిని వలిగొండ నుండి మోత్కూరు వరకు ఉదయము సాయంత్రము బస్సు సౌకర్యం కల్పించాలని మర్యాదపూర్వకంగా లోడి ధనంజయ గౌడ్ (%ఎ. ఎ. ౹ా. ౹ా% జిల్లా కో కన్వీనర్ ) మరియు గ్రామ ప్రజలు కలిసి అడగడం జరిగింది ఎమ్మెటే స్పందించి వీలైనంత త్వరగా బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది మాజీ జడ్పిటిసి కొడితల కొడితల నరేంద్ర గుప్తా మాజీ ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామనల్లా రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లోడి లింగస్వామి గౌడ్ వస్తువుల ఎల్లయ్య

ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# బీసీల రిజర్వేషన్ అమలుపై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయడమే.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేకుల ప్రభాకర్ గౌడ్ .



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేఖల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన అన్నారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని మీడియాతో మాట్లాడినారు .

# వికె ఓపెన్ కాస్ట్'ను ప్రైవేకరిస్తే ఉద్యమాలు తప్పవు.

- కార్మిక హక్కులకు బంగంకలిగించే చర్యలు మానుకోవాలి.
- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 16,**కొత్తగూడెం ఏరియా పరిధిలో నూతనంగా ప్రారంభం కానున్న 'వికె ఓపెన్ కాస్ట్' ఉపరితల గని బొగ్గు వెలికితీత పనులను కాంట్రాక్టు కు అప్పగిస్తే ఉద్యమాలు తప్పవని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోనే బొగ్గు వెలికితీత పనులు చేపట్టాలని సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం వికె కోల్ మైన్ (వికెఓసి), పివికె 5బి మైన్స్లో జరిగిన పిట్ మీటింగులకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ప్రైవేటీకరణ అంటే మక్కువ అని, ప్రజలకు చెందాల్సిన దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే చర్యలకు పాల్పడుతున్నారని దీన్ని కార్మికవర్గం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులకు బంగం కలిగించే చేచర్యలను ఏలికలు మానుకోవాలన్నారు. స్ట్రక్చరల్ సమావేశాల్లో గుర్తింపు సంఘం లేవనెత్తిన సమస్యలు, డిమాండ్లపై యాజమాన్యం స్పందించి తక్షణం పరిష్కరించాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. మైన్స్ విసిట్ సందర్భంగా యువ కార్మికులు వాంకుడోత్ హీరాలాల్, దేవర సురేష్, ఇస్లావత్ అశోక్, బాలకృష్ణ, అనిల్, రవి, రాములు, లెనిన్, సురేందర్ నాథ్ రెడ్డి తదితరులు కూనంనేని సమక్షంలో ఏఐటీయూసీలో చేరారు, వీరికి కూనంనేని ఎర్ర కండువాకప్పి యూనియన్లోని ఆహ్వానించారు.

**జీఏం కార్యాలయాన్ని సందర్శించిన కూనంనేని**

కొత్తగూడెం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు గురువారం సందర్శించారు. జనరల్ మేనేజర్ శాలేం రాజు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్మికుల సమస్యలు, కార్మికవాడల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం పై చర్చించారు. అయన వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జునరావు, రమణమూర్తి, గట్టయ్య, సుధాకర్, ప్రసాద్, హుమాయూన్, ఎస్ నాగేశ్వర్రావు, భూక్యా రమేష్, బండారు మల్లయ్య, రాంచందర్, సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.

# గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 16,** జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచ లోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు మరియు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని చెప్పారు.

పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భన సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ( డి ఎస్ ఎ)తరపున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలి" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం-భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి గుట్ట దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించినారు.

- చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న పుణ్యక్షేత్రము శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఈవో ఎస్ మోహన్ బాబు ఆధ్వర్యంలో

ఉండి లెక్కింపు నిర్వహించినారు.

సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ భాస్కర్ పర్యవేక్షణలో ఉండి లెక్కింపు జరిగింది.

చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ 114 రోజుల్లో కు గాను 11 లక్షల 89 వేల 195 రూపాయలు మరియు నిత్యాన్న ప్రసాదం 4236 ఆదాయము వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ నరేష్ రెడ్డి తెలిపినారు.



ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు ఈతాప రాములు, బండి రవి , అంబాల ఉషయ్య, కందుల శ్రీను,అర్చకులు మరియు సిబ్బంది మరియు రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు వరంగల్ వారు పాల్గొన్నారు.


# "బంద్ ఫర్ జస్టిస్" జయప్రదం చేయండి -సాయిని యాదగిరి

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండల కేంద్రంలో స్వర్ణకారుల భవనంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఈ సమావేశం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ " బంద్ ఫర్ జస్టిస్ " అనే పిలుపుతో రేపు 18న జరగబోయే బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు ,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పిలుపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు బాలా చారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి,శేర్క్ శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, బిఎస్పి చేకూరి అజయ్, జువ్వ గోని శంకరయ్య, మస్కు నరసింహ, తదితరులు పాల్గొన్నారు



# 18 న బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతూ ప్రకటిస్తున్నాం.........

అలిగే జీవన్ RPI ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు.



**అక్టోబర్ 16 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**ఈ నెల 18 న రాష్ట్ర బీసీ బంద్ 14% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాల కు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్ సంపూర్ణ మద్దతూ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీ ల జనాభా దమాషా ప్రకారం 42% రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తరతరాలు గా వెనుకబడిన జాతులకు చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్లు బీసీ ల కు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల్ కమిషన్ అమలు కోసం కాన్షిరాం పోరాటం చరిత్ర లో గొప్ప విషయం అని, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ వర్గాలు ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాల కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.

# ధర్మాసనం లీవ్ పిటీషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమే.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్



**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన అన్నారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని మీడియాతో మాట్లాడినారు .

# రాజ్ భవన్ ముట్టడిని జయప్రదం చేయండి




మడుపల్లి గోపాలరావు
సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ చేసిన బిల్లును గవర్నర్ సంతకం చేయకుండా నిలవరించడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు 17వ తేదీన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజభవన్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో బిల్లుకు అనుకూలంగా బిజెపి ఓటు వేసినప్పటికీ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపకుండా గవర్నర్ పై ఒత్తిడి తెచ్చి బీసీలకు ద్రోహం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ పార్టీ వైఖరికి నిరసనగా బీసీలు బీసీ సంఘాలు సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగస్వాములై రాజభవన్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వానికి బిజెపికి చిత్తశుద్ధి ఉంటే భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ కు కృషి చేయాలి. ఇవేమీ చేయకుండా కేవలం బీసీల కోసం బిజెపి పని చేస్తుందని చెప్పడం బీసీలను మోసం చేయడమే అవుతుందని అన్నారు. ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం ఎవరిపై ఒత్తిడి తేవడం కోసం ఎవరికి వ్యతిరేకంగా బంధు నిర్వహిస్తున్నారు? బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.

బీసీ రిజర్వేషన్ కు మోకాళ్ల అడ్డుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా బందు ఎవరిపై చేస్తున్నారని చెప్పకుండా బందుకు పిలుపునివ్వడం బీసీలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు శీలం నరసింహారావు దివ్వెల వీరయ్య మందా సైదులు పడకంటి మురళి పెంటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# నిన్న నకిలీ మద్యం... నేడు రేషన్ బియ్యం అక్రమ రవాణా

నెల్లూరు: సి కే న్యూస్ నిన్న నకిలీ మద్యం... నేడు రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా... ఇలా అధికార తెలుగుదేశం నేతల దోపిడీ బాగోతాలు రోజుకొకటి బయటపడుతున్నాయని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రేషన్ మాఫియాలో వాటాల పంపకాల్లో తేడాలు రావడంతో ఈ దందాను టీడీపీ నేత, నుడా చైర్మన్ స్వయంగా బయటపెట్టారని అన్నారు. జిల్లా మంత్రి నారాయణ అనుయాయులే ఈ మాఫియాలో కీలకపాత్ర పోషిస్తున్నారంటూ నుడా చైర్మన్ వెల్లడించడంతో, దానిపై విచారణ చేయించాల్సింది పోయి, మన తప్పులను మనమే బయటపెట్టుకుంటామా అంటూ మంత్రి నారాయణ మండిపడటం మరింత ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. అవినీతి సొమ్మును పంచుకోవాలే తప్ప, అల్లరి చేసుకోవద్దంటూ మంత్రిగా ఉన్న నారాయణే కూటమి ధర్మం గురించి ఉపదేశాలు ఇస్తుండటాన్ని చూసి జిల్లాలోని ప్రజలు నివ్వెరపోయారని అన్నారు. నెల్లూరు జిల్లా కేంద్రంగా టీడీపీ నేతల రేషన్ బియ్యం అక్రమ దందాను వైయస్ఆర్‌సీపీ అడ్డుకుంటుందని, దీనిపై పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

ప్రభుత్వ అండదండతోనే నెల్లూరు జిల్లాలో రేషన్ మాఫియా చెలరేగిపోతోంది. నకిలీ మద్యం, రేషన్ బియ్యం మాఫియాల నుంచి పొందుతున్న వాటాల్లో తేడాలు రావడం వల్లే ఈ విషయాలు వెలుగుచూస్తున్నాయి. గతంలో డిప్యూటీ సీఎం చేసిన కాకినాడలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై 'సీజ్ ద షిప్' అంటూ చేసి హూంకరింపులు కేవలం ఒక నాటకం అని తేలిపోయింది. రేషన్ బియ్యం మాఫియాను అణిచి వేస్తామంటూ చేసిన హెచ్చరికలు కేవలం తమ జేబులు నింపుకునేందుకేనని స్పష్టమయ్యింది. సీజ్ ద షిప్ అంటూ ఎన్నిసార్లు హుంకరించినా... రేషన్ బియ్యం మాఫియా మాత్రం యధేచ్ఛగా తన పని తాను చేసుకుపోతోంది. ఇందుకు నెల్లూరు జిల్లాలో జరుగుతున్న దందానే నిదర్శనం.

**నుడా చైర్మన్ వ్యాఖ్యలపై దర్యాప్తు చేయించగలరా?**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం మాఫియా అక్రమ బియ్యం రవాణా చేస్తోంది. అధికార తెలుగుదేశం పార్టీ నేతలే దీనిలో సూత్రదారులుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా వాటాల పంపకాల్లో తేడాలు రావడం వల్లే వారే ఈ విషయాన్ని బయటపెట్టుకున్నారు. బజారునపడి అల్లరి చేసుకోవడం వల్లే ఈ విషయం ప్రజలు చర్చించుకునే స్థాయిలో బయటపడింది. తెలుగుదేశం పార్టీకి చెందిన నుడా చైర్మన్ ఒక ప్రెస్‌మీట్ పెట్టి, రేషన్ మాఫియా వెనుక అధికారపార్టీకి చెందిన నాయకులే ఉన్నారు, వారికి సివిల్ సప్లయిస్ అధికారులు వంతపాడుతున్నారు, వీటిపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌ను డిమాండ్ చేశారు. దీనిని బట్టి ఈ రేషన్ బియ్యం మాఫియా వెనుక మంత్రి నారాయణకు చెందిన ముఖ్య అనుయాయులు వున్నారని ఆయన నేరుగా ఆరోపణలు చేశారు. బియ్యం మాఫియాను ఒక ఆర్గనైజ్డ్ దందాగా మార్చారని కూడా ఆయన మాట్లాడారు. అంటే కూటమి పార్టీకి చెందిన నుడా చైర్మన్ రేషన్ మాఫియా గురించి మాట్లాడారంటేనే ఎంత దారుణంగా ఈ అక్రమాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. అనంతసాగర్‌కు చెందిన వారు, నగరానికి చెందిన ముగ్గురు కలిసి ఈ మాఫియాను నడిపిస్తున్నారు.

**నారాయణా... ఏమిటీ బెదిరింపులు?**

ఈ ఆరోపణలపై మంత్రి నారాయణ స్పందించి కూటమి ధర్మం గురించి పలు అంశాలు మాట్లాడారు. కూటమి పార్టీలకు చెందిన వారు ప్రజల సొమ్మును దోచుకున్నా ఫరవాలేదు కానీ, ఒకరిపై మరొకరు ఆ దోపిడీపై ఆరోపణలు చేసుకోవడం మంచిది కాదు అంటూ ఆయన ధర్మోపదేశం చేశారు. ఆయన ఏం మాట్లాడారో కూడా ఆ ఆడియోను ఈ విలేకరుల సమావేశం ద్వారా మీడియా మిత్రులకు వినిపిస్తున్నాను.

(మంత్రి నారాయణ మాట్లాడిన ఆడియో రికార్డ్‌ను వినిపించారు) 'నాదెండ్ల మనోహర్ నాకు ఫోన్ చేశారు, మా అధికారులను గురించి మీ పార్టీ నేత మాట్లాడటం బాధేసింది, దీని వెనుక మీ హస్తం ఏమైనా ఉందా' అని నన్ను ప్రశ్నించారని మంత్రి నారాయణ మాట్లాడారు. అలాగే 'నేను మంచివారికి.. మంచివారిని, చెడ్డ వారికి చెడ్డవాడిని, కొండ మిరపకాయ లాంటి వాడిని, ఆ ఘాటుకు తట్టుకోలేరు, నా సహనాన్ని పరీక్షించవద్దు, ప్రశ్నిస్తే 'వర్మ' మాదిరిగా జీరోను చేస్తా'నంటూ హెచ్చరించారు. కూటమిలోని బీజేపీ, జనసేన నాయకులు గళం విప్పి మమ్మల్ని ప్రశ్నిస్తే సీఎం నుంచి నన్ను అడుగుతున్నారని, తనకు చెడ్డపేరు వస్తోందంటూ మంత్రి నారాయణ మాట్లాడారు. మంత్రి నారాయణ సొంతజిల్లాలో రేషన్ మాఫియా పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందనేది బహిరంగ రహస్యం. ఒక బాధ్యత కలిగిన మంత్రిగా రేషన్ బియ్యం మాఫియా గురించి తనకు సమాచారం ఇవ్వండి, దానిని నిరోదిండ్దాం అని కదా చెప్పాల్సింది? నెల్లూరు, వైయస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లో కొన్ని రేషన్ మిల్లులను కూటమి పార్టీలకు చెందిన నేతలు అద్దెకు తీసుకుని నడిపిస్తున్నారు. రేషన్ డీలర్ల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి, అక్రమంగా సరఫరా చేస్తున్నారు.

ఇటీవలే బాపట్లలో దొరికిన రేషన్ బియ్యానికి నెల్లూరు జిల్లా మాఫియాతో సంబంధం ఉందని తేలింది. ఎమ్మెల్యేలకు ఏడాదికి నలబై నుంచి యాబై లక్షల రూపాయల వరకు ముడుపులు ఇచ్చి, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ అక్రమ రవాణా వాహనాలకు టీడీపీ స్టిక్కర్ అంటిస్తున్నారు. ఈ వాహనాలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని అడ్డుకోకూడదని ఆదేశాలు ఇస్తున్నారు.

నెల్లూరు జిల్లాలోని పదిహేను వందల రేషన్ షాప్‌లు ఉన్నాయి. దాదాపు ఏడు లక్షల ఇరవై వేల రేషన్ కార్డులు ఉన్నాయి. నెలకు 11,000 టన్నుల బియ్యాన్ని ఇస్తుంటే, దాదాపు తొమ్మిది వేల టన్నుల బియ్యం మాఫియా చేతుల్లోకి వెళ్లి అక్రమంగా రవాణా అవుతున్నాయి.

జిల్లాలోని పలు రైస్ మిల్లుల్లో నేరుగా రేషన్ బియ్యాన్ని పాలిష్ చేయడం, చెన్నై మార్కెట్‌కు, కృష్ణపట్నం పోర్ట్ నుంచి విదేశాలకు తరలిస్తున్నారు. ఈ రేషన్ బియ్యం దందాపై వైయస్ఆర్‌సీపీ పోరాడుతుంది. ప్రజల పొట్ట కొట్టి, అక్రమంగా విదేశాలకు బియ్యాన్ని తరలిద్దామని అనుకుంటే సహించేది లేదు.

# మహిళలంటే కనీస గౌరవం లేని కూటమి ప్రభుత్వం

విశాఖపట్నం: సి కే న్యూస్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు అధికార మదంతో మహిళలను అవమానించడం అలవాటుగా మారిందని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... 16 నెలల పాలనలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు మహిళల పట్ల కాలకేయుల్లా మారారని, ముఖ్యమంత్రి చంద్రబాబు అండతోనే ఇంత నీచంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ మహిళా నేత కృపాలక్ష్మిపై అత్యంత నీచంగా మాట్లాడిన ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని, సీఎం చంద్రబాబు ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంకా ఆమె ఏమన్నారంటే...

**తెలుగు దురంహకార పార్టీ ఇది...**

టీడీపీ అంటే తెలుగు దురహంకార పార్టీగా మార్చేశారు. ఎంత మంది మహిళలను వేధించినా, అవమానించి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల మద్దతు ఉంటుందన్న ధైర్యంతో సభ్యత, సంస్కారం మరిచి ప్రవర్తిస్తున్నారు. వైయస్ఆర్‌సీపీ జీ డీ నెల్లూరు సమన్వయకర్త కృపాలక్ష్మిపై ఎమ్మెల్యే థామస్ అత్యంత సంస్కారహీనంగా మాట్లాడారు. ఒక దళిత మహిళపై ఇంత నీచంగా ఎమ్మెల్యే ఏ ధైర్యంతో మాట్లాడుతున్నారు. మహిళలపై ఎంత నీచంగా మాట్లాడినా వారి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఏమీ అనరన్న ధైర్యంతోనే ఇలా మాట్లాడుతున్నారు.

ఎమ్మెల్యే థామస్ ను సూటిగా ప్రశ్నిస్తున్నాను. మీ ఇంట్లో మహిళల గురించి కనీస సభ్యత లేకుండా ఇంత నీచంగా మాట్లాడగలరా ? మీ మహిళల గురించి ఎవరైనా ఇలా మాట్లాడితే మీరు మౌనంగా ఉంటారా? అడ్డదారిలో ఈవీఎంల సాయంతో ఎమ్మెల్యే అయిన థామస్.. లంచం లేనిదే నియోజకవర్గ ప్రజలకు ఏ పని చేయరని చెప్పుకుంటున్నారు. దేవుడి అంటే కూడా ఆయనకు లెక్కలేదు. అలాంటి వ్యక్తి మహిళలకు గౌరవం ఇస్తాడని ఆశించడం లేదు. జీ డీ నెల్లూరు వైయస్ఆర్‌సీపీ నేత కృపాలక్ష్మికి ఎమ్మెల్యే థామస్ కచ్చితంగా క్షమాపణ చెప్పాలని, ఇంత దారుణంగా మహిళ మీద దుర్భాషలాడిన అతని మీద చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నాం. ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్ తో పాటు, ఎస్సీ కమిషన్, నేషనల్ ఉమెన్ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నాం.

**మహిళలంటే గౌరవం లేని అధికార పార్టీ ప్రతినిధులు...**

తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేలకు, ఆ పార్టీ నేతలకు మహిళలంటే కనీస గౌరవం లేదు. చంద్రబాబు నాయుడు ప్రోత్సాహమే ఇందుకు కారణం. ఆ ధైర్యం తోనే ఇలా దిగజారి ప్రవర్తిస్తున్నాను. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఏకంగా నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న మహిళపై ఇంత దిగజారి మాట్లాడ్డం దారుణం. కృపాలక్ష్మి మాటల్లో ఏం తప్పు ఉందని ఎమ్మెల్యే దుర్భాషలాడారు.

ములకల చెరువులో మీ పార్టీ నేతలు నకిలీ మద్యం తయారు చేసి అడ్డంగా తయారు చేసిన మాట వాస్తవం కాదా? దానిమీద పోరాటం చేస్తే మీకు ఎందుకు అంత ఉలుకు? కల్తీ మద్యం తయారీలో మీ పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్ ఛార్జ్ అడ్డంగా దొరికిన మాట వాస్తవం కాదా? నిజాలను ప్రశ్నిస్తే దాన్ని జీర్ణించుకోలేక వ్యక్తిత్వ హననానికి దిగుతున్నారు. టీడీపీ నేతలు కూటమి పాలనలో మహిళల పట్ల కాలకేయుల్లా మారారు. చంద్రబాబు, లోకేష్ లకు అత్యంత సన్నిహితుడైన మరో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారి వ్యవహారాన్ని ఇప్పటికే కథలు, కథలుగా చెప్పుకుంటున్నారు. కూటమి భాగస్వామి పార్టీ జనసేన నాయకురాలు కోట వినుత ప్రైవేటు వీడియోలు తీయించడానికి ఆమె డ్రైవరుకు ఏకంగా రూ. 60 లక్షలు ఎర చూపారని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఆమె డ్రైవర్ సెల్ఫీ వీడియో ద్వారా మరిన్ని దారుణాలు వెలుగుచూశాయి. కోట వినుతను హత్య చేయడానికి కూడా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్లాన్ చేసిన విషయం కూడా బయటపడింది. ఇవన్నీచూస్తుంటే టీడీపీ ఎమ్మెల్యేలు ఎంత దారుణంగా దిగజారిపోయారో అర్థం అవుతుంది. ఇలాంటి ఎమ్మెల్యే మీద చంద్రబాబు, లోకేష్ లు ఎందుకు చర్యలు తీసుకోలేదు. చివరకు కూటమి పార్టీలకు చెందిన మహిళా నేతలకే రక్షణ లేకుండా పోయింది.

**కాలకేయుల్లా మారిన కూటమి నేతలు**

మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా మాట్లాడ్డం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు చాలా కామన్ గా మారింది. గతంలో మాజీ మంత్రి ఆర్కే రోజా పై కూడా... టీడీపీ నేత గాలి భాను ప్రకాష్ రెడ్డి అత్యంత నీచంగా మాట్లాడితే దానిపై పోలీసులుకు ఫిర్యాదు చేసిన స్పందన లేదు. కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మీద టీడీపీ నేతలు దాడి ఘటనపై ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు తిరిగి ఆమె భర్త మీద కేసు పెట్టారు. సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఓ మహిళా ఇక్కడ తనకు రక్షణ లేదని.. పక్కనున్న తెలంగాణా రాష్ట్రంలో మీడియా ముందు తన గోడు వెల్లబోసుకుంది. అయినా అతని పై ఎలాంటి చర్యలు తీసుకోని ప్రభుత్వం... పంచాయితీ పెట్టి కేసు వాపసు తీసుకునేలా ఆమెను బెదిరించారు. మరో టీడీపీ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్ వేధింపుల కారణంగా చిట్టెల వలస గ్రామానికి చెందిన మహిళా వీఆర్వో ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే... దానిపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోని చంద్రబాబు పొలిటికల్ పంచాయితీ చేసి నోరు మూయించారు. జనసేన పార్టీకి చెందిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనుచరులు... పవన్ కళ్యాణ్ కు చెందిన పంచాయతీరాజ్ శాఖలో పీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిని.. ప్రతినెలా మామూళ్లు ఇవ్వాలి లేదంటే పక్కలోకి రావాలని వేధిస్తే ఆమె కూడా ఆత్మహత్యాయత్నం చేసింది. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ వేధింపులు తాళలేక ఆయన కార్యాలయం ముందే... ఆ పార్టీకి చెందిన మహిళా కార్యకర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడితే కనీసం కేసు కూడా నమోదు చేయలేదు. ఇది కూటమి పాలనలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలు.

**సుగాలీ ప్రీతి కుటుంబానికి న్యాయం ఎప్పుడు ?**

ఇలాంటి తప్పుడు పనులు చేసిన ఎమ్మెల్యేల మీద చర్యలకు పోలీసులను ఉపయోగించని ప్రభుత్వం.. అమాయకురాలైన సుగాలీ ప్రీతి తల్లిని అరెస్టు చేయడానికి మాత్రం పోలీసులను ఉపయోగిస్తుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలలుగా తన కుమార్తెను చంపిన వాళ్లను పట్టుకోవాలని పోరాటం చేస్తుంటే... కనీసం పట్టించుకోలేదు. ఎన్నికల ముందు మాత్రం పవన్ కళ్యాణ్ కర్నూలు వెళ్లినప్పుడు సుగాలీ ప్రీతి తల్లిని అడ్డంపెట్టుకుని ఓట్లు అడిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే... సుగాలీ ప్రీతి కేసును సీబీఐతో విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ ఉదయం నుంచి సుగాలీ ప్రీతి తల్లిని అక్రమంగా నిర్భంధించారు. ఈ ప్రభుత్వం మహిళలను అక్రమంగా నిర్భంధించడానికే పోలీసులను వాడుతున్నారే తప్ప... తప్పు చేసిన మీ ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకోవడం లేదు. సుగాలీ ప్రీతి హత్య కేసులో సాక్ష్యాలు తారుమారు అయ్యాయని చెబుతున్న పవన్ కళ్యాణ్ గారు.. అసలు హత్య జరిగిందే తెలుగుదేశం పార్టీ, మీరు అధికారంలో ఉన్నప్పుడు కాదా? మరి ఎందుకు సిబీఐ ద్వారా ఈ కేసు దర్యాప్తు చేయించి ఆ తల్లికి న్యాయం చేయడం లేదు? అంటే కేవలం ఎన్నికల్లో లబ్ది కోసమే సుగాలీ ప్రీతి హత్య కేసును వాడుకుని.. అధికారంలోకి రాగానే దాన్ని పట్టించుకోవడం మానేశారు. ఒక మహిళ ఈ రాష్ట్రానికి హెూం మంత్రిగా ఉన్నా.. కూటమి పాలనలో మహిళలకు కనీస రక్షణ లేకుండా పోయింది. ఇన్ని దారుణాలు జరుగుతున్నా... చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? మా పార్టీ నేత కృపాలక్ష్మిపై చేసిన దిగజారుడు వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు స్పందించాలి. తప్పుడు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే థామస్ క్షమాపణలు చెప్పడంతో పాటు, ఆయనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వరుదు కల్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ కొసం 18 న జరిగే బంద్ ను జయప్రదం చేయండి

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)అక్టోబర్ 16,

బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ( జేఏసీ ) యిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ఒక్క ప్రకటన లో కోరారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసింది. ఈ నేపథ్యంలో లో రాష్ట్రంలో బిసి సంఘాల ఐక్య వేదిక రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో యీ రిజర్వేషన్లు చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయలని డిమాండ్ తో ఈ నెల 18 న రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చింది. న్యాయబద్ధమైన ఈ బంద్ పిలుపు కి రాష్ట్రం లోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా పాల్గొన్ని బంద్ ను విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం కోరుతున్నాది. కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ ని రాజ్యాంగం లో తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రం లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నాం. రాష్ట్రం లో అన్ని రాజకీయ పార్టీలు శాసనసభ లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గాని పట్టించుకోకపోవడం వల్ల నోటి కాడి ముద్దను లాగేసుకున్నట్లు గా బిసి ప్రజలు నేడు భావిస్తున్నారు. కాబట్టి 18 న జరిగే బంద్ కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, సంఘాలు, సంస్థలు, మేధావులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నాయి సంపూర్ణ మద్దతు తెలియజేయలని ఆయన కోరారు.

# కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక

- సింగభూపాలెం గ్రామీణులకు సిపిఐ అండగా ఉంటుంది
- పోరాటాలు, ఉద్యమాల ఫలితమే సిపిఐకి జనాదరణ
- గ్రామాల అభివృద్ధి, మౌలికవసతుల కల్పనపై దృష్టి సారించాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్16,

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గురువారం సిపిఐలో చేరారు. నల్లవెల్లి ఏసురత్నం, ధీట్ల ఇమ్మానియేలు, గోరంట్ల వేణు, తంబళ్ళ సన్నీ, కల్లో డేవిడ్ రాజు, మైపా రాజు, దారా దేవదానం, శెట్టి అరుణ భీమాల వసంత, పురేటి సామేలు తదితరుల నాయకత్వం లో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా వందేళ్లుగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామాల అభివృద్ధిపై ద్రుష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్నాని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం లో సిపిఐకి ఎదురు లేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా, అందుబాటులో ఉంటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ఘన విజయాన్ని అందించడం ద్వారా సమస్యల పరిస్కారానికి బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని నియామాకం కొరకు అభిప్రాయ సేకరణ

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :నేడు శుక్రవారం నాగులవంచ గ్రామంలోని మధ్యాహ్నం 02 30 రెండు గంటల 30 నిమిషాలకువి వి సి ఫంక్షన్ హాల్ నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామకం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంనిర్వహించడం జరుగుతుంది.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా... ఏఐసిసి అబ్జర్వర్లు, టీపీసీసీ కోఆర్డినేటర్స్. జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారు.

కావున చింతకాని, ముదిగొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ముఖ్య కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ మండల సేల్స్ అధ్యక్షులు, చింతకాని ముదిగొండ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,హాజరుకావాలని విజ్ఞప్తి.

మధిర నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు.మరియు అంబటి వెంకటేశ్వరరావు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ %ం% మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకాని.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# కీళ్ల మొర ఆలకించండి

కదిలేవీ, కదిలించేవీ కీళ్లే. అవును.. అవి కదిలితేనే మనం కదులుతాం! ఇంత 'కీల'కం కాబట్టే కీళ్లకు ఏ చిన్న సమస్య వచ్చినా తట్టుకోవటం కష్టం. ముఖ్యంగా కీళ్లవాపు (ఆర్థ్రయిటిస్) తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. వృద్ధుల కీళ్లను కలుక్కుమనిపించే ఆస్టియో ఆర్థ్రయిటిస్ దగ్గరి నుంచి చిన్నవయసులో వేళ్లను కట్టడి చేసే రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ వరకూ అన్నీ దీనికి సంబంధించినవే. గమనించాల్సిన విషయం ఏంటంటే– మధుమేహం, అధిక రక్తపోటు మాదిరిగా ఇదీ దీర్ఘకాల సమస్య కావటం. పూర్తిగా నయం చేయలేం. కానీ నియంత్రణలో ఉంచుకోవచ్చు. మరీ ముదిరితే మోకాలు మార్పిడితో శాశ్వతంగానూ పరిష్కరించుకోవచ్చు.కూర్చోవటం, లేవటం, నడవటం, పరుగెత్తటం, మెట్లు ఎక్కటం, వస్తువులు పట్టుకోవటం వంటి పనులన్నీ తేలికగా చేస్తున్నామంటే అంతా కీళ్ల చలవే. ఇవి ఎముకలు ఒకదాంతో మరోటి రాసుకోకుండా చూడటం మూలంగానే మనం హాయిగా కదలగలుగుతున్నాం. మోకాళ్లు, మోచేతులు, భుజాలు, తుంటి, వేళ్ల వంటి భాగాల్లో ఎముకలు కలిసే చోట.. మధ్యలో మృదులాస్థి (కార్టిలేజ్) ఉంటుంది. మందంగా, దృఢంగా ఉండే ఇది కుషన్‌లాగా పనిచేస్తూ ఎముకలు ఒకదాంతో మరోటి రుద్దుకోకుండా కాపాడుతుంది. దీనికి తోడుగా మృదులాస్థి వంటి చుట్టుపక్కల కణజాలాలకు పోషకాలు అందించే జిగురుద్రవమూ (సైనోవియల్ ఫ్లూయిడ్) కీళ్లు ఒరుసుకుపోకుండా చూస్తుంది. ఇవి దెబ్బతినటమే ఆర్థ్రయిటిస్‌కు దారితీస్తుంది.

ఎన్నెన్నో రకాలులాటిన్ భాషలో ఆర్థ్రో అంటే కీలు, ఐటిస్ అంటే వాపు అని అర్థం. ఒక్కమాటలో చెప్పాలంటే కీళ్లవాపు అన్నమాట. మృదులాస్థి క్షీణించటం, జిగురుద్రవం పనితీరు మారటం దీనికి మూలం. ఇందులో 200కు పైగా రకాలున్నాయి. ముఖ్యమైనవి ఇవీ.. ఆస్టియోఆర్థ్రయిటిస్: అన్నింటికన్నా ఎక్కువగా కనిపించేది, వృద్ధుల్లో మోకాళ్ల నొప్పులకు ప్రధాన కారణం ఇదే. ప్రధానంగా ఇందులో శరీర బరువును మోసే మోకాళు ,, తుంటి, నడుం భాగాల్లోని కీళ్లు ప్రభావిత మవుతాయి. వయసు మీద పడుతున్నకొద్దీ మృదులాస్థి అరగటం మొదలవుతుంది. దీంతో ఎముకలు ఒకదాంతో మరోటి రాసుకొని నొప్పి, వాపు తలెత్తుతాయి. సమస్య ముదురుతున్నకొద్దీ నొప్పీ పెరుగుతూ వస్తుంది. దీనికి అతి పెద్ద కారణం వయసు మీద పడటమే అయినా ఇప్పుడు అధిక బరువు, శారీరక శ్రమ తగ్గటం, జన్యు స్వభావం, అతిగా వాడటం, దెబ్బలు, గాయాల వంటివీ దోహదం చేస్తున్నాయి. దీంతో చిన్నవయసులోనే ఎంతోమంది మోకాళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు.

**మామూలు కీలు** **ఆర్థ్రయిటిస్ కీలు**

రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్: ఇది శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున మన మీదే దాడి చేయటం వల్ల వస్తుంది. వాపు, నొప్పి, కీళ్లు బిగుసుకుపోవటం, త్వరగా అలసి పోవటం వంటివి దీని లక్షణాలు. ఒక్కోసారి ఉదయం లేవగానే కీళ్లు బిగుసుకుపోతుంటాయి.

గౌట్: కీళ్లలో యూరిక్ ఆమ్లం స్ఫటికాలు పోగుపడటం వల్ల వచ్చే సమస్య. సాధారణంగా పాదం బొటనవేలి కీలులో వస్తుంది.

యాంకీలోజింగ్ స్పాండిలైటిస్: ఇది ఎక్కువగా వెన్నుపూస మీద ప్రభావం చూపుతుంది. వెన్నుపూసలు కలిసిపోయి వెదురుకర్రలా బిగుసుకుపోతాయి. అందుకే బాంబూ స్టిక్ డిసీజ్ అనీ అంటారు. దీంతో మనిషి రోబోలా తయారవుతాడు. పక్కలకు చూడాలంటే శరీరం మొత్తాన్ని తిప్పుతారు.

ఇన్‌ఫెక్టివ్ ఆర్థ్రయిటిస్: బాల్యంలో క్షయ, సెప్టిక్ ఆర్థ్రయిటిస్ వంటి వాటితో కీలులోని మృదులాస్థి దెబ్బతిని, కొన్నాళ్లకు ఎముకలు రాసుకోవటం మొదలవుతుంది.

గాయాలతోనూ: కీళ్లు స్థిరంగా ఉండటానికి తోడ్పడే కండరబంధనాలకు (లిగమెంట్లు) గాయాలు కావటమూ సమస్యకు దారితీస్తుంది. చిన్న నొప్పే కదాని నిర్లక్ష్యం చేస్తే కీలు సమతుల్యత లోపించి, అరిగిపోతుంది. గాయాలైనప్పుడు తెలియదు గానీ నాలుగైదు సంవత్సరాల తర్వాత నెమ్మదిగా కీలు అరగటం మొదలవుతుంది.

సోరియాటిక్ ఆర్థ్రయిటిస్: సోరియాసిస్ సమస్యలోనూ కొందరికి కీళ్లు దెబ్బతినొచ్చు. నొప్పి పుడితేనేం? మాత్రలేసుకుంటే అదే తగ్గుతుందిలే అని చాలామంది అనుకుంటుంటారు. నిజానికి ఆర్థ్రయిటిస్ నయమయ్యేది కాదు. ఎందుకంటే ఒకసారి మృదులాస్థి దెబ్బతింటే తిరిగి మామూలు స్థితికి రావటం అసాధ్యం. కాకపోతే నియంత్రణలో ఉంచుకోవచ్చు. అయితే ముందుగా ఏ రకం ఆర్థ్రయిటిసో గుర్తించాలి. మనదగ్గర పెద్ద వయసులో కీళ్లు అరగటం (ఆస్టియో ఆర్థ్రయిటిస్), కీళ్లవాతం (రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్) ఎక్కువ. కీళ్లవాతానికి చికిత్స తీసుకుంటే నొప్పీ తగ్గుతుంది. కీళ్లు అరిగితే రకరకాల మందులు, చికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

మందులు: నొప్పి మామూలుగా ఉంటే పారాసిటమాల్, ఎన్ఎస్ఏఐడీ రకానికి చెందిన ఐబూప్రొఫెన్ వంటి నొప్పి మాత్రలతోనే ఉపశమనం కలుగుతుంది. అయితే నొప్పి మాత్రలను ఎక్కువగా వాడితే కిడ్నీలు, కాలేయం దెబ్బతినే ప్రమాదముంది. కొన్ని మాత్రలతో బరువూ పెరగొచ్చు. దీంతో నొప్పి మరింత ఎక్కువవుతుంది. ఇలా ఇదొక విష వలయంలా తయారవుతుంది.

మృదులాస్థి త్వరగా అరగకుండా చూసే గ్లూకోజమైన్, కొల్లాజెన్ పెప్టైడ్ మాత్రలు.. కుర్‌క్యుమిన్, రోజ్‌హిప్ పువ్వు సారం, కోడిగుడ్డు సొన మెంబ్రేన్‌తో చేసిన మందులూ ఉన్నాయి. కాకపోతే ఇవి తొలినాళ్లలోనే బాగా పనిచేస్తాయి.

మలాములు రాసుకోవచ్చు, వేడి కాపుతోనూ ఉపశమనం లభిస్తుంది.

కీలులోకి ఇచ్చే ల్యూబ్రికెంట్, స్టిరాయిడ్ ఇంజెక్షన్లూ ఉన్నాయి. అయితే స్టిరాయిడ్ ఇంజెక్షన్లను అదేపనిగా తీసుకోవద్దు. వీటితో దీర్ఘకాలంలో కీలు కుళ్లిపోయే ప్రమాదముంది. మున్ముందు శస్త్రచికిత్స చేయటానికీ అనువుగానూ ఉండకపోవచ్చు.

వ్యాయామాలు: కండర బంధనాలు, తొడ కండరాలు బలోపేతం కావటానికి తోడ్పడే వ్యాయామాలు మేలు చేస్తాయి. అల్ట్రాసౌండ్, ఐఎఫ్‌టీ వంటి ఫిజియోథెరపీ పద్ధతులూ ఉన్నాయి.

### చివరి చికిత్స– మోకాలి మార్పిడి

### మార్పిడి అనంతరం

మోకాళ్ల వాపు తీవ్రమై, ఇతరత్రా చికిత్సలేవీ పనిచేయనప్పుడు మోకాలి మార్పిడి (టోటల్ నీ రిప్లేస్‌మెంట్) ఒక్కటే పరిష్కారం. మందులు పనిచేయనప్పుడు, మందులు వేసుకున్నా కొద్దిసేపే ఉపశమనం కలుగుతున్నప్పుడు, నడవటానికి చాలా కష్టపడు తున్నప్పుడు, కుర్చీకే పరిమితమైనప్పుడు దీన్ని సూచిస్తారు. ఇందులో మోకాలు మీద 7–10 సెంటీమీటర్లు కోత పెట్టి పాడైన మృదులాస్థి, ఎముకను తీసేస్తారు. దాని స్థానంలో లోహం, ప్లాస్టిక్ భాగాలతో కూడిన కృత్రిమ మోకాలును అమర్చి, సిమెంట్‌తో అతికిస్తారు. ఇది సహజ కీలు మాదిరిగానే పనిచేస్తుంది.

మార్పిడి చేసిన 24 గంటల తర్వాత అంతా బాగుంటే ముందు కూర్చోబెడతారు. కొన్ని వ్యాయామాలతో మోకాలు సర్దుకునేలా సిద్ధం చేస్తారు. అప్పుడు కాస్త నొప్పి కలుగుతుంది. నొప్పి తగ్గాక వాకర్ సాయంతో నడిపిస్తారు. తొలిరోజు నుంచే శరీరం మొత్తం బరువు పడేలా నడిపిస్తారు. ఆసుపత్రిలో రెండు నుంచి మూడు రోజులుంటే సరిపోతుంది. 6–8 వారాల్లో మామూలుగా పనులు చేసుకోవచ్చు.

### రోబోటిక్ పద్ధతితో మరింత కచ్చితంగా

ఇప్పుడు మోకాలు మార్పిడికి రోబోటిక్ పద్ధతీ అందుబాటులో ఉంది. దీంతో మరింత కచ్చితంగా మార్పిడి చేయొచ్చు. సంప్రదాయ మార్పిడిలో డాక్టర్ అనుభవం, నైపుణ్యం మేరకు ఎముకను కత్తిరిస్తారు. కానీ రోబోటిక్ పద్ధతిలో మిల్లీమీటర్ తేడా లేకుండా ఎముకను కత్తిరించొచ్చు. దీంతో సరైన కోణంలో మోకాలిని అమర్చటం సాధ్యమవుతుంది. ఒక అంచనాతో అమర్చేటప్పుడు ఒక్కోసారి మానవ తప్పిదాలు జరగొచ్చు. రోబోటిక్ పద్ధతిలో తప్పులకు ఆస్కారముండదు. మోకాలికి చుట్టుపక్కల కణజాలాన్ని అంత ఎక్కువగా తొలగించాల్సిన అవసరమూ ఉండదు. కాబట్టి రక్తస్రావం, నొప్పి తక్కువగా ఉంటాయి. త్వరగా కోలుకుంటారు. కోత కూడా చిన్నగానే ఉంటుంది. కృత్రిమ మోకాలు సాధారణంగా 20–25 ఏళ్లు పనిచేస్తుంది. మోకాలి మార్పిడితో 98% మంది హాయిగా, ఆరోగ్యంగా జీవిస్తున్నారు. కాకపోతే కింద కూర్చోవటం కుదరదు. ఇప్పుడు మహిళల కోసం హైఫ్లెక్షన్ మోకాలూ ఉంది. దీంతో కింద కూడా కూర్చోవచ్చు. అయినా కింద కూర్చోకపోవటమే మంచిది.



## ఆధ్యాత్మికం : ఇంట్లో కర్పూరం వెలిగిస్తే నెగెటివ్ ఎనర్జీ పోతుందా..

# కర్పూరానికి అంత శక్తి ఉందా..?

*హిందువులు పూజలు చేస్తుంటారు. కొంతమంది రోజు పూజ చేస్తారు.. మరికొందరు వారానికొకసారి .. ఇంకొందరు .. పండగకో.. పబ్బానికోచేస్తారు. పూజ చివరిలో కర్పూరం వెలిగిస్తారు. ఆధ్యాత్మిక గ్రంథాల ప్రకారం.. హారతి ఇచ్చిన తరువాతనే పూజ సంపూర్ణంగా ముగిసిందని భావిస్తారు. పూజలో కర్పూర హారతికి ఎందుకు అంత ప్రాధాన్యత ఉందో తెలుసుకుందాం..*

పూజ చేసేటప్పుడు ఉపయోగించే వస్తువులన్నింటికి శాస్త్రీయ పరంగా.. ఆరోగ్య పరంగా కూడా చాలాఉపయోగాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

పూజలో కర్పూరం వెలిగించడం వలన ఇంట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియా నశిస్తుంది. అంతే కాకుండా ఇంట్లో ప్రతికూల శక్తి పాజిటివ్?గా మారుతుందని పండితులు చెబుతున్నారు.

ఆయుర్వేద వైద్యంలో కర్పూరానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. సహజ సిద్ధ పద్దతిలో దీనికి తయారు చేసేవారు ఆవుపేడను.. మోదుగు.. జమ్మి.. రావి.. పుల్లలను .. ఉపయోగిస్తారు. వీటిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వీటితో తయారు చేసిన కర్పూరం పొగ... పీల్చితే శ్వాశకోస వ్యాధులకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. మరో ముఖ్య విషయం ఏంటంటే.. కర్పూరాన్ని మెత్తగా మిక్సీ చేసి.. నీటిలో కలిపి నేలను తుడిస్తే చీమలు... బ్యాక్టీరియా .. ఇతర హాని కీటకాలు ఉండవు. ఇంట్లో కర్పూరాన్ని గాజు పాత్రలో ఉంచడం వల్ల స్వచ్ఛమైన గాలి ప్రసరిస్తుందని చెబుతున్నారు. ప్రతి రోజు కర్పూరాన్ని వెలిగించడం వలన ఇంట్లో ఉండే చెడుగాలి బయటకు వెళ్లి పర్యావరణం స్వచ్ఛంగా మారుతుంది.కర్పూరాన్ని వెలిగించడం వలన గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. అందుకే కలుషిత ప్రాంతాలలో నివసించే ప్రజలు వ్యాధులను నివారించడానికి కర్పూరాన్ని వెలిగించాలని చెబుతున్నారు.

సహజంగా రాత్రి సమయంలో ప్రతికూల శక్తులు తిరుగుతుంటాయని పండితులు చెబుతుంటారు. ఆధ్యాత్మిక నిపుణులు తెలిపిన వివరాలప్రకారం సాయంత్రం కర్పూరం వెలిగిస్తే.. ఆ పొగ ప్రభావంతో ఇంట్లోకి అలాంటి రావని నమ్ముతుంటారు.


## ఇది తింటే ఎక్కువకాలం బతుకుతారు...

## అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు






హైటెక్? యుగంలో పొద్దున లేచిన దగ్గరి నుంచి పడుకోనేంత వరకు బిజీ..బీజీ.. ఈ లైఫ్? లో వేళకాని వేళల్లో ఆహారం తీసుకోవడం, వ్యాయామానికి దూరంగా ఉండటం మొదలైన కారణాలతో చాలామంది బరువు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక బరువు కారణంగా ఊబకాయ సమస్యలు తలెత్తి జీవితాంతం అనారోగ్యంతో బాధపడుతూనే ఉంటున్నారు. అలాంటి వాళ్లు పండుమిర్చి తింటే బరువు తగ్గడంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందంటున్నారు పరిశోధకులు. పండు మిరపకాయలను తరచూ తినడం వల్ల అధిక బరువు తగ్గించుకోవచ్చని అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు.. పదహారు వేల మందిపై పరిశోధనలు చేసిన సైంటిస్టులుతరచూ పండు మిరపకాయలు తినడం వల్ల బరువు తగ్గుతారని నిర్ధారించారు. అంతేకాదు ఇవి తినడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. దీనిలో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థం యాంటీ ఆక్సిడెంట్ పని చేసి శరీరంలోని



బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేస్తుంది. దీని ద్వారా మనిషి ఆయుష్షు కూడా పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

# దీపికా పదుకొణే లో కూడా కంగన దాగి ఉందే!





వివాదం రానంత సేపే మౌనం..వస్తే విశ్వరూపం ఎలా ఉంటుంది? అన్నది బాలీవుడ్ నటి కంగనా రనౌత్ చాలా సార్లు బాలీవుడ్ కి చూపించింది. ఆ విషయంలో కంగన ముందున్న ప్రత్యర్ధి ఎంత బలవంతుడైనా ఢీ అంటే ఢీ అనే బరిలోకి దిగుతుంది. తాను చెప్పాలనుకున్నది సూటిగా ముఖం మీదనే చెబుతుంది. అందులో ఎలాంటి దాపరికాలు ఉండవు. అది నిర్మాతతో గోడవైనా..దర్శకుడితో లొల్లి అయినా...హీరోతో వివాదమైనా? కంగన రియాక్షన్ లో ఎలాంటి మార్పు ఉండదు. మాటకు మాట..దెబ్బకు దెబ్బ సమాధానం అన్న తీరులో కంగన విధానం కనిపిస్తుంది.

**ఆ రెండింటినీ మించి గొప్ప సినిమాల్లో:**

ఇలాంటి నటిని బాలీవుడ్ మునుపెన్నడు చూడలేదు. ఎంతో మంది నటీమణులు వస్తుంటారు. పోతుంటారు. కానీ కంగనతో మాత్రం జాగ్రత్తగా ఉండాలని అప్పటి నుంచి బాలీవుడ్ కూడా అలెర్ట్ అయింది. తాజాగా దీపికా పదుకొణేలో కూడా కంగన లాంటి ఫైరింగ్ యాంగిల్ దాగి ఉందని ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే టాలీవుడ్ లో రెండు పాన్ ఇండియా ప్రాజెక్ట్ లు వదులుకున్న నేపథ్యంలో వాటిపై దీపిక ఎలా రియాక్ట్ అయిందో తెలిసిందే. ఆ రెండు ఛాన్సులను తనకు ఓ జుజూబీ లాంటివని కొట్టి పారేసింది. అంతకు మించిన గొప్ప సినిమాల్లో పనిచేసే ప్రతిభావంతురాలునని కాలరెగరేసింది.

**ఘాటుగా..ధీటుగా స్పందన:**

తాజాగా మరోసారి తనలో డేరింగ్ యాంగిల్ ని బయట పెట్టింది. తాను ముక్కు సూటి మనిషినని...డొంక తిరుగుడు సమాధానాలుండవ్ అంది. విలువల కోసం ఎంత దూరమైనా వెళ్తానంది. తప్పు చేస్తే ఎదుట వారినైనా ప్రశ్నిస్తానంది. కష్టమైనా ఇష్టంతో పని చేస్తాను తప్ప దేనికి రాజీ పడే వ్యక్తిని కాదంది. ఎంతటి వారి ముందైనా తల దించే ప్రసక్తే లేదంది. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం తనకేంటని? ఎలాంటి తాటకు చప్పుళ్లకు తాను భయపడే రకాన్ని కాదని వెల్లడించింది. ఇంత వరకూ దీపికా పదుకొణే ఏ విషయంలో ఇంత ఘాటుగా..ధీటుగా స్పందించలేదు.

**రెండు చిత్రాలతో బిజీ:**

తొలిసారి టాలీవుడ్ సినిమాలతో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఇలా రియాక్ట్ అయింది. బాలీవుడ్ లో కూడా కొన్ని విమర్శలు అప్పుడప్పుడు ఎదుర్కుంది. కానీ వాటిని అప్పట్లో పెద్దగా పట్టించుకోలేదు. కానీ పాన్ ఇండియా సినిమాల విషయంలో తలెత్తిన వివాదంలో మాత్రం తానెంత మాత్రం తగ్గలేదని మరోసారి ప్రూవ్ అయింది. ప్రస్తుతం దీపికా పదుకొణే బన్నీ 22వ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే బాలీవుడ్ లో%-% కింగ్ %-%చిత్రంలోనూ నటిస్తోంది.

# ఓజీ కథ కంచికి..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల్లో చాలా ఏళ్ల తర్వాత మంచి జోష్ నింపిన సినిమా.. ఓజీ. దీనికి రిలీజ్ ముంగిట వచ్చిన హైప్ వేరు. అది ఓపెనింగ్స్ రూపంలోనూ ప్రతిఫలించింది. సినిమాకు ఎబోవ్ యావరేజ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర ఏమాత్రం నిలుస్తుందో.. న్యూట్రల్ ఆడియన్స్ ఏమేర ఆదరిస్తారో అన్న సందేహాలు కలిగాయి. కానీ ఈ చిత్రం అంచనాలను మించే వసూళ్లు రాబట్టింది. మూడో వీకెండ్ వరకు సినిమా మంచి వసూళ్లు రాబట్టింది.తొలి వీకెండ్ తర్వాత డౌన్ అయినా.. వీకెండ్ వచ్చేసరికి సినిమా పుంజుకుంది. సమయానికి టికెట్ల ధరలు తగ్గించడం కూడా కలిసొచ్చింది. గత వీకెండ్లో కొత్త సినిమాలేవీ ప్రభావం చూపకపోవడంతో కాంతారతో పాటు ఓజీ కూడా అడ్వాంటేజ్ తీసుకున్నాయి. శని, ఆదివారాల్లో ఓజీ మంచి ఆక్యుపెన్సీలతో నడిచింది. ఐతే మూడో వీకెండ్ తర్వాత మాత్రం ఓజీ బాగా డౌన్ అయిపోయింది. సోమవారం నుంచి నామమాత్రపు వసూళ్లు వస్తున్నాయి.ఓజీ థియేట్రికల్ రన్ ఇంతటితో ముగిసినట్లే భావించాలి. ఇకపై వచ్చే షేర్‌ను లెక్కల్లోకి తీసుకునే పరిస్థితి లేదు. బుధవారం నుంచే దీపావళి సినిమాల సందడి మొదలైపోతుంది. మిత్రమండలి ప్రిమియర్స్ పడుతున్నాయి. మూడు రోజుల వ్యవధిలో నాలుగు కొత్త సినిమాలు వస్తుండడంతో ఇక ప్రేక్షకులు ఓజీని పట్టించుకునే పరిస్థితి ఉండకపోవచ్చు. కానీ కాంతార మాత్రం ఇంకా కొన్ని రోజులు ప్రభావం చూపేలాగే ఉంది. వీక్ డేస్‌లో కూడా ఈవెనింగ్, నైట్ షోలకు ఆ సినిమా జనాలను థియేటర్లకు బాగానే రప్పిస్తోంది.విజువల్ అప్పీల్ ఉన్న భారీ చిత్రం కావడం దానికి ప్లస్ పాయింట్. దీపావళి సినిమాల పోటీని కూడా తట్టుకుని కాంతార నిలబడే అవకాశాలున్నాయి. ఓజీ థియేట్రికల్ రన్ మాత్రం ముగిసినట్లే. ఈ సినిమా ఈ నెల 23న ఓటీటీలోకి కూడా వచ్చేయబోతోంది కాబట్టి ఇంతటితో ఓజీ కథ కంచికి చేరినట్లే. యుఎస్‌లో భారీ లాభాలు అందుకున్న ఈ సినిమా.. నైజాంలోనూ ప్రాఫిట్స్ తెచ్చిపెట్టింది. ఏపీలో చాలా ఏరియాలు బ్రేక్ ఈవెన్ అయ్యాయి. కొన్ని ఏరియాలు మాత్రం స్వల్ప నష్టాలతో ముగియనున్నాయి.

# టాలీవుడ్ లో శాండల్ వుడ్.. ఎవరికీ సాధ్యం కాని రికార్డ్..





టాలీవుడ్ మూవీ లవర్స్ రూటే వేరు. కేవలం తెలుగు సినిమాలే చూడాలని ఎప్పుడు అనుకున్నారు. తమ సినిమాలతోపాటు ఇతర భాషల చిత్రాలు కూడా చూస్తారు. భాషతో సంబంధం లేకుండా వివిధ సినిమాలను వీక్షిస్తారు. అంతే కాదు.. కంటెంట్ బాగుంటే.. భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తారు. చెప్పాలంటే.. బ్రహ్మరథం కూడా పడతారు.అందుకే బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్, శాండిల్ వుడ్ కు చెందిన అనేక సినిమాల డబ్బింగ్ వెర్షన్స్ తెలుగులో ఎప్పటికప్పుడు రిలీజ్ అవుతుంటాయి. కొందరు హీరోలవి అయితే ప్రతి మూవీ కూడా తెలుగులో రిలీజ్ అవుతుంది. అంతలా తెలుగులో మిగతా భాషలకు చెందిన అనేక మంది హీరోలు మార్కెట్ ను సంపాదించుకున్నారని చెప్పాలి.అయితే ఇప్పుడు టాలీవుడ్ లో శాండల్ వుడ్ అరుదైన ఘనత సాధించింది. తెలుగులో రెండు రూ.100 కోట్ల వసూళ్లను సాధించిన ఏకైక పరిశ్రమగా కన్నడ చిత్ర సీమ నిలిచింది. ఇప్పటి వరకు తమిళ, హిందీ, మలయాళం సినిమాలు బోలెడు రిలీజ్ అయినా ఆ మార్క్ ను అందుకోలేదు. కానీ కన్నడకు చెందిన రెండు సినిమాలు రూ.100 కోట్లు సాధించాయి.
అందులో ఒకటి కేజీఎఫ్ సీక్వెల్ కేజీఎఫ్ చాప్టర్ 2 కాగా.. మరొకటి కాంతార ప్రీక్వెల్ కాంతార చాప్టర్ 1. 2022 ఏప్రిల్ 14వ తేదీన రిలీజ్ అయిన కేజీఎఫ్ 2 ఎలాంటి హిట్ అయిందో తెలిసిందే. వరల్డ్ వైడ్ గా భారీ వసూళ్లను సాధించింది. కేవలం తెలుగులోనే రూ.100 కోట్ల వసూళ్లను సాధించి సత్తా చాటింది. మేకర్స్ కు, డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు అందించింది.ఇప్పుడు .కాంతార చాప్టర్ 1 తెలుగులో 100 కోట్ల వసూళ్లు మార్క్ ను టచ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఈ విషయం సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. అయితే తెలుగు మార్కెట్ లో కన్నడ సినిమాలు రెండు రూ.100 కోట్ల మార్క్ ను టచ్ చేయడమంటే మామూలు విషయం కాదని నెటిజన్లు, సినీ ప్రియులు ఇప్పుడు కామెంట్లు పెడుతున్నారు.అదే సమయంలో కేజీఎఫ్ చాప్టర్ 2, కాంతార చాప్టర్ 1.. తెలుగులో భారీ వసూళ్లు సాధించాయంటే దాని ఒకే ఒక్క రీజన్ కంటెంట్. రిలీజ్ కు ముందు రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నా.. ప్రమోషన్స్ బాగా చేసినా.. మేకర్స్ ఇచ్చిన కంటెంట్ కు అంతా ఫిదా అయ్యారు. దీంతో రెండూ బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టాయి.
టాలీవుడ్ మూవీ లవర్స్ రూటే వేరు. కేవలం తెలుగు సినిమాలే

చూడాలని ఎప్పుడు అనుకున్నారు. తమ సినిమాలతోపాటు ఇతర భాషల చిత్రాలు కూడా చూస్తారు. భాషతో సంబంధం లేకుండా వివిధ సినిమాలను వీక్షిస్తారు. అంతే కాదు.. కంటెంట్ బాగుంటే.. భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తారు. చెప్పాలంటే.. బ్రహ్మరథం కూడా పడతారు.అందుకే బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్, శాండిల్ వుడ్ కు చెందిన అనేక సినిమాల డబ్బింగ్ వెర్షన్స్ తెలుగులో ఎప్పటికప్పుడు రిలీజ్ అవుతుంటాయి. కొందరు హీరోలవి అయితే ప్రతి మూవీ కూడా తెలుగులో రిలీజ్ అవుతుంది. అంతలా తెలుగులో మిగతా భాషలకు చెందిన అనేక మంది హీరోలు మార్కెట్ ను సంపాదించుకున్నారని చెప్పాలి.అయితే ఇప్పుడు టాలీవుడ్ లో శాండల్ వుడ్ అరుదైన ఘనత సాధించింది. తెలుగులో రెండు రూ.100 కోట్ల వసూళ్లను సాధించిన ఏకైక పరిశ్రమగా కన్నడ చిత్ర సీమ నిలిచింది. ఇప్పటి వరకు తమిళ, హిందీ, మలయాళం సినిమాలు బోలెడు రిలీజ్ అయినా ఆ మార్క్ ను అందుకోలేదు. కానీ కన్నడకు చెందిన రెండు సినిమాలు రూ.100 కోట్లు సాధించాయి.అందులో ఒకటి కేజీఎఫ్ సీక్వెల్ కేజీఎఫ్ చాప్టర్ 2 కాగా.. మరొకటి కాంతార ప్రీక్వెల్ కాంతార చాప్టర్ 1. 2022 ఏప్రిల్ 14వ తేదీన రిలీజ్ అయిన కేజీఎఫ్ 2 ఎలాంటి హిట్ అయిందో తెలిసిందే. వరల్డ్ వైడ్ గా భారీ వసూళ్లను సాధించింది. కేవలం తెలుగులోనే రూ.100 కోట్ల వసూళ్లను సాధించి సత్తా చాటింది. మేకర్స్ కు, డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు అందించింది.ఇప్పుడు .కాంతార చాప్టర్ 1 తెలుగులో 100 కోట్ల వసూళ్లు మార్క్ ను టచ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఈ విషయం సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. అయితే తెలుగు మార్కెట్ లో కన్నడ సినిమాలు రెండు రూ.100 కోట్ల మార్క్ ను టచ్ చేయడమంటే మామూలు విషయం కాదని నెటిజన్లు, సినీ ప్రియులు ఇప్పుడు కామెంట్లు పెడుతున్నారు.
అదే సమయంలో కేజీఎఫ్ చాప్టర్ 2, కాంతార చాప్టర్ 1.. తెలుగులో భారీ వసూళ్లు సాధించాయంటే దాని ఒకే ఒక్క రీజన్ కంటెంట్. రిలీజ్ కు ముందు రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నా.. ప్రమోషన్స్ బాగా చేసినా.. మేకర్స్ ఇచ్చిన కంటెంట్ కు అంతా ఫిదా అయ్యారు. దీంతో రెండూ బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టాయి.